పాఠం 21

# సమకాలీన సామాజిక ఉద్యమాలు

## కీలక భావనలు

- **పౌర హక్కులు:** దేశంలోని ప్రతీ పౌరుడు సమానంగా అనుభవంచే హక్కులను పౌర హక్కులు అందురు.
- **పౌర హక్కుల ఉద్యమం:** అమెరికాలోని నల్ల జాతీయులు తమ పట్ల చూపిన వివక్షతకు వ్యతిరేకంగా మార్టిన్ లూథర్ కింగ్ నేతృత్వంలో చేపట్టిన ఉద్యమం.
- **మానవ హక్కులు:** ప్రపంచంలోని ప్రతి మానవుడు అనుభవించే హక్కులను మానవ హక్కులు అందురు. ఉదా: భావ ప్రకటన స్వేచ్ఛ హక్కు.
- **మానవ హక్కుల ఉద్యమం:** రష్యాలోని కమ్యూనిష్టు ప్రభుత్వం భావ ప్రకటన, కదలికలకు స్వేచ్ఛ వంటి వాటిపై పరిమితులను విధించటాన్ని వ్యతిరేకిస్తూ యు.ఎస్.ఎస్.ఆర్ లో ఈ ఉద్యమాన్ని చేపట్టారు.
- **అణు వ్యతిరేక, యుద్ధ వ్యతిరేక ఉద్యమాలు:** అమెరికా వంటి దేశాలలో యుద్ధాలకు వ్యతిరేకంగా అక్కడ ప్రజలు ప్రభుత్వాలపై ఉద్యమాలు చేపట్టారు.
- **SALT:** స్ట్రాటెజిక్ ఆర్మ్స్ లిమిటేషన్ టాక్స్
- **START:** స్ట్రాటెజిక్ ఆర్మ్స్ రిడక్షన్ ట్రీటీ. దీనిపై 1991 లో అమెరికా, యు.ఎస్.ఎస్.ఆర్ లు సంతకాలు చేసాయి.
- **గ్రీన్ పీస్ ఉద్యమం:** గ్రీన్ పీస్ అనే పడవ పేరున ఈ ఉద్యమానికి ఆ పేరు వచ్చింది. దీని ప్రధాన కార్యాలయం ఆమ్ స్టర్ డాం (హాలెండ్)లో కలదు. సముద్ర గర్భంలో అమెరికా చేపట్టిన అణు పరీక్షలకు వ్యతిరేకంగా ఈ ఉద్యమం మొదలైనది.
- **భోపాల్ గ్యాస్ దుర్ఘటన:** 1984 లో భోపాల్ లోని యునియన్ కార్బైడ్ కంపెనీ (తరువాత దీనిని డౌ కంపెనీకి అమ్మేశారు) నుంచి వెలువడిన విషవాయువు (మిథైల్ ఐసోసైనైడ్) వలన వేల మంది చనిపోయారు. మరెంతో మంది దాని ప్రభావం వలన ఇప్పటికీ బాధ పడుతున్నారు. దీనినే భోపాల్ గ్యాస్ దుర్ఘటన గా పేర్కొన్నారు.

www.digitalsocialteacher.in

- సైలెంట్ వ్యాలీ ఉద్యమం: కేరళలోని సైలెంట్ వ్యాలీలో ప్రవహిస్తున్న రెండు నదులపై ఆనకట్టలు నిర్మాణ ప్రతిపాదనకు వ్యతిరేకంగా ఈ ఉద్యమం జరిగింది. దీని ఫలితంగా సైలెంట్ వ్యాలీని 1985 లో జాతీయ పార్క్ గా ప్రకటించారు.
- ఆడవాళ్లు ఏకమైతే ఉద్యమం: ఇది ఆంధ్రప్రదేశ్ లో నెల్లూరు జిల్లాలో సారాకు వ్యతిరేకంగా జరిగింది.
- మైరా పైబీ ఉద్యమం: మైటై భాషలో మైరా పైబీ అంటే కాగడాలు పట్టుకున్నవాళ్లు అని అర్థం. తాగి గొడవ చేస్తున్న సాయుధ దళాలకు వ్యతిరేకంగా ఈ ఉద్యమాన్ని మణిపూర్ లోని మహిళలు నిర్వహించారు. నాయకత్వం వహించిన మహిళ – ఇరోం షర్మిలా
- AFSPA: సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టం. దీనిని 1958 లో చేసారు.

## 2 & 4 మార్కుల ప్రశ్నలు

1. సామాజిక ఉద్యమాల మౌలిక అంశాలు ఏమిటి?

**సామాజిక ఉద్యమాల మౌలిక అంశాలు:**

i. మానవ హక్కులు

ii. పర్యావరణం

iii. సమానత్వం

iv. నష్ట పరిహారం

v. ఆంక్షలు లేని స్వేచ్ఛాయుత జీవనం

2. అమెరికాలోని నల్ల జాతీయులు, మైరాపైబీ ఉద్యమాల మధ్య పోలికలు, తేడాలు ఏమిటి?

**పోలికలు:**

i. రెండు ఉద్యమాలు పౌరహక్కులు, మానవ హక్కుల కోసం జరిగింది.

ii. ఇవి ప్రభుత్వం చేసిన చట్టాలకు వ్యతి రేకంగా జరిగాయి.

**తేడాలు:**

| అమెరికా నల్లజాతీయుల ఉద్యమం | మైరాపైబీ ఉద్యమం |
|---|---|
| 1) పురుషులు ప్రధాన పాత్ర వహించారు.<br>2) పగటిపూట ప్రదర్శనలు, నిరసన సభలు ఊరేగింపుల ద్వారా ఉద్యమంనడిచింది.<br>3) మార్టిన్ లూథర్ కింగ్ లాంటి సమర్థవంతమైన నాయకత్వం ఉంది.<br>4) వీరి ప్రధాన డిమాండ్ 'పౌర హక్కుల చట్టం'ను చేయడం. | 1) మహిళలు ప్రధాన పాత్ర వహించారు<br>2) రాత్రిపూట గ్రామాలు, పట్టణాల్లో మహిళలు పహారా కాసేవారు.<br>3) సరైన నాయకత్వం లేదు.<br>4) వీరి ప్రధాన డిమాండ్ సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని రద్దు చేయడం. |

www.digitalsocialteacher

Prepared by:
**Rambabu Sunkari**
SA(SS)
ZPHS, Garudabilli
Vizianagaram Dt